“(నమాజులో) రెండు సజ్దాల నడుమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికేవారు “రబ్బిగ్'ఫిర్లీ, రబ్బిగ్’ఫిర్లీ” (ఓ నా ప్రభూ! నన్ను మన్నించు, ఓ నా ప్రభూ! నన్ను క్షమించు)

హుజైఫహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “(నమాజులో) రెండు సజ్దాల నడుమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికేవారు “రబ్బిగ్'ఫిర్లీ, రబ్బిగ్’ఫిర్లీ” (ఓ నా
ప్రభూ! నన్ను మన్నించు, ఓ నా ప్రభూ! నన్ను క్షమించు) [ప్రామాణికమైన హదీథు] [అబూ దావూద్, అన్నసాయీ, ఇబ్న్ మాజహ్ మరియు అహ్మద్ నమోదు చేసినారు:]

ఈ హదీసు ద్వారా, నమాజులో రెండు సజ్దాల నడుమ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) “రబ్బిగ్’ఫిర్లీ, రబ్బిగ్’ఫిర్లీ” అని పలికేవారని తెలుస్తున్నది. “రబ్బిగ్’ఫిర్లీ” (ఓ నా ప్రభూ! నన్ను క్షమించు) అంటే దాని అర్థము, దాసుడు తన ప్రభువును తన పాపాలను తుడిచి వేయమని, తన తప్పులను కప్పి ఉంచమని అర్థిస్తున్నాడు అని.

http://www.sunnah.global/hadeeth/te/show/65104